ప్రజాశక్తి





శనివారం 12 నవంబర్ 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

సమరశీల పోరాటాలతోనే హక్కులకు రక్షణ

ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభలో శశికుమార్, సాయిబాబ



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పరిరక్షించుకోగలమని భారత కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, కేరళ బిడిసి సంక్షేమ బోర్డు చైర్మన్ వి.శశికుమార్, సిఐటియు ఆలిండియా కార్యదర్శి ఎం. సాయిబాబా అన్నారు. గుడివాడలోని జివిఆర్ కళ్యాణమండపం (దామరపు సుబ్బన్న నగర్)లో రెండు రోజులుగా జరుగుతున్న ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఏడో మహాసభలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. రెండో రోజు ప్రతినిధుల సభలో వారు మాట్లాడారు. ఫెడరేషన్ బలోపేతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మహాసభల స్ఫూర్తితో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ భవన నిర్మాణ కార్మికులకు సంఘటితం చేసి మరింతగా విస్తరించాలని కోరారు. శశికుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒక చేత్తో కార్పొరేట్లను, మరో చేత్తో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తోందని విమర్శించారు. కార్పొరేట్లు సైతం తమ సంపద పెంచుకోవడానికి మతోన్మాదాన్ని ఊతకర్రలా ఉపయోగించుకుంటున్నారన్నారు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఇతర భూర్జువా రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలు కార్మికులకు, రైతులకు శాపంగా మారాయన్నారు. కార్పొరేట్ల సంపద అంతకంతకు పెరుగుతుంటే సామాన్యుల ఆదాయాలు క్షీణిస్తున్నాయన్నారు. ఈ విధానాల ఫలితంగానే ఆకలి సూచీల్లో దేశం 109 స్థానానికి చేరిందన్నారు. నిరుద్యోగం, నిత్యావసరాల ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయన్నారు. ప్రజలకు మేలు చేసే పబ్లిక్ సెక్టార్‌ను మోడీ సర్కార్ అమ్మేస్తోందన్నారు. ఈ విధానాలకు ప్రత్యామ్నాయం లేదని మోడీ ప్రభుత్వం, ఇతర భూర్జువా పార్టీలు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఇది వాస్తవం కాదన్నారు. కార్మికులు సమస్యలపై ఉద్యమాలకు కలిసి వస్తున్నారని, ఈ పరిస్థితుల్లో ఈ సమస్యల వెనుకాల విధానాలను, దాని వెనుక ఉన్న రాజకీయాలను కార్మికులకు తెలియజేయాల్సిన కర్తవ్యం అందరిపైనా ఉందన్నారు. ప్రపంచంలోని సోషలిస్టు ప్రభుత్వాలు నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలను అనుసరించి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్మికులకు, రైతులకు మేలు చేస్తున్నాయన్నారు. దేశంలో కేరళ రాష్ట్రం ఒక నిదర్శనంగా నిలుస్తుందన్నారు. అక్కడ ప్రాథమిక విద్య ఉచితంగా అందిస్తోందని, ఉన్నత విద్యకు బడ్జెట్‌లో అధిక కేటాయింపులు చేస్తోందన్నారు. కార్మికులు, రైతుల సంక్షేమానికి పాటుపడటంతో పాటు, ప్రభుత్వ రంగ సంస్థలకు రక్షణ కల్పిస్తోందన్నారు. దేశం ప్రపంచ అకలి సూచిలో దిగజారిందని, దీనికి భిన్నంగా కేరళ మాత్రం అభివృద్ధి చెందిన 50 దేశాల (మిగతా 6లో)

ఆదాయానికి మించి ఆస్తులు..

తహసీల్దార్‌పై కేసు నమోదు

రూ.30 లక్షల విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం



సోదాలు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు

.ప్రజాశక్తి-ఎ.కొండూరు

పెనమలూరు మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎ.కొండూరు మండలం కుమ్మరితండా గ్రామానికి చెందిన గుగులోతు బద్రునాయక్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం ఎసిబి సిఐ బి.నాగరాజు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ దుంగం శ్రీనివాసరావు, డిఎస్.నాగేశ్వరమ్మ తనిఖీలు నిర్వహించారు. పెనమలూరు తహసీల్దార్ కార్యాలయంలో, తహసీల్దార్ బద్రునాయక్ ఇంట్లో ఇంకా ఏడు చోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించి విలువైన డాక్యుమెంట్లను స్వాధీనపరుచుకున్నారు. అనంతరం ఎ.కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండా గ్రామంలో బద్రునాయక్ తమ్ముడు గుగులోతు చంటి ఇంట్లో కూడా సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ సిఐ నాగరాజు మాట్లాడుతూ పెనమలూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న గుగులోతు బద్రునాయక్ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని ఆరోపణలు రావడంతో విజయవాడ ఏసీబీ రేంజ్ పరిధిలో కేసు నమోదైనట్లు తెలిపారు. బద్రు నాయక్ భార్య, తల్లి, కుమార్తె పేర్ల మీద ఉన్న అతి ముఖ్యమైన విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లు సోదాల్లో దొరికాయని, వీటి విలువ రూ.30 లక్షలు దాకా ఉంటుందని, సీజ్ చేశామని తెలిపారు. చంటి ఇంట్లో నగదు, బంగారం దొరకలేదని తెలిపారు. తహసీల్దార్ బద్రునాయక్‌పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.



ఓర్పుతో కూడిన కృషితోనే ఉన్నతస్థానం

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గన్నవరం: ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గన్నవరం వచ్చిన కొమ్మినేని శ్రీనివాసరావు తాను చదువుకున్న వికేఆర్ కళాశాలకు శుక్రవారం సందర్శించారు. ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. వికేఆర్ కళాశాల పూర్వ విద్యార్థి కొమ్మినేని ఎంత ఎదిగినా ఒదిగిన నిజమైన జర్నలిస్ట్ అని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కొనియాడారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో కలిసి నెదర్లాండ్ పర్యటనలో కొమ్మినేని కూడా ఉండడం హర్షించదగిన విషయమని గుర్తుచేశారు. ఆయన ప్రతి మాటకు ఎంతో విలువ ఉంటుందనీ, విలువలు కలిగిన ఆణిముత్యం అని కితాబు ఇచ్చారు. కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గన్నవరం నుంచి కేబినెట్ హోదా పొందిన తొలి వ్యక్తి తానే అవ్వడం సంతోషంగా ఉందన్నారు. వికెఆర్ కళాశాలలో చదువుకోవడం గొప్ప అదష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 1969లో బుద్ధవరంలో వికేర్ కళాశాల ఏర్పాటు చేసి ఎంతోమంది పేద పిల్లల జీవితాలను ఉద్ధరించిన మహానుభావుడు వేములపల్లి కోదండరామయ్య అన్నారు. తాను చదువుకునే రోజుల్లో పూరిపాకలు, రేకుల షెడ్లు మాత్రమే ఉండేవన్నారు. నేడు అధునాతనమైన భవనంలో అధునిక వసతులు మధ్య విద్యార్థులు చదువుకోవడం చూస్తుంటే ఎంతో ఆనందం కల్గుతుందన్నారు. జీవితం అంటేనే ఎన్నో ఆటుపోట్లు, అడ్డంకులు ఉంటాయని వాటిని అధిగమించి ముందుకు పోవడం వల్లే ఈ స్థాయికి చేరినట్లు ఆయన వివరించారు. ఎదుట వ్యక్తుల మీద ద్వేషాన్ని వదులుకుంటే మనం ఉన్నత స్థాయికి (మిగతా 6లో)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక డిమాండ్
- మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ నిరసన



అలంకార్ సెంటర్ వద్ద నిరసన తెలుపుతున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే చూస్తూ ఊరుకునేదిలేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక నాయకులు హెచ్చరించారు. ప్రధాని మోడీ విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక (సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఇతర కార్మిక సంఘాలు) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అలంకార్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు, ఎఐటియుసి నాయకులు సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ కార్మికులు చేస్తున్న ఆందోళనను పరిగణనలో తీసుకొని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయబోమని, పూర్తిస్థాయి సామర్థ్యాన్ని ఉపయోగించి ఫ్యాక్టరీ నడుపుతామని మోడీ విశాఖపట్నం బహిరంగ సభలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే నిర్వహిస్తూ, దానికి సొంత గనులను ఏర్పాటు చేయాలన్నారు. ఫ్యాక్టరీ ఉత్పత్తిని సగానికి సగం తగ్గించాలని కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. 637 రోజుల నుంచి స్టీల్ ఫ్యాక్టరీని కాపాడుకునేందుకు అక్కడి కార్మికవర్గం ఆందోళనలు చేస్తుంటే ప్రధాని అవేమీ కనిపించని, వినిపించని రీతిలో వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి హెచ్.బాబూరావు మాట్లాడుతూ విశాఖపట్నానికి ప్రధాని నరేంద్రమోడీ వచ్చేది రాష్ట్రాభివృద్ధికా? నాశనం చేయడానికా? అని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని, జాతీయ హోదా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇచ్చి వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు కె.పొలారి, ఏఐఎఫ్‌టియూ రాష్ట్ర నాయకులు జె.కిషోర్‌బాబు, రైతు సంఘాల నాయకులు వై.కేశవరావు, కేవీపీ ప్రసాద్, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, ఎన్‌ఫైడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు పద్మ, డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు గౌస్, సిఐటియు నాయకులు డి.రమాదేవి, ఏ వెంకటేశ్వరరావు, ఎన్‌వి సుధాకర్, ఇవి నారాయణ, ఎన్ కోటబాబు, బి ప్రవీణ్, ప్రభుదాస్, ఏఐటీయూసీ నాయకులు వి.నాగేశ్వరరావు, రామాంజనేయులు, ఐఎఫ్‌టియు నాయకులు ప్రసాదరావు, శంకర్ పాల్గొన్నారు.

పర్యాటకులను ఆకర్షించేలా బటర్‌ఫ్లై పార్కు అభివృద్ధి : కలెక్టర్


పార్కును పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు సమీపంలోని కొండపల్లి రిజర్వు ఫారెస్ట్‌లో ఉన్న బటర్ ఫ్లై పార్కును అభివృద్ధి చేసేలా కృషి చేస్తామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు సంబంధిత అధికారులతో కలిసి పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సందర్శకులకు కనువిందు చేస్తున్న మూలపాడు బటర్‌ఫ్లై పార్కును పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. కొండపల్లి రిజర్వు ఫారెస్ట్ సహజత్వానికి ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా అవసరమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నా మన్నారు. దాదాపు 30 వేల ఎకరాలు విస్తీరణం గల రిజర్వు ఫారెస్టులో జింకలు కుందేళ్ళు నెమ్మళ్ళు దుప్పీ అడవిపందులు కోతుల లాంటి వన్య ప్రాణులతో పాటు నక్కలు తోడేళ్ళు వంటివి సంచరి స్తా యని అటవీశాఖ అధికారులు తెలియజేశారని తెలిపారు. ఈ పర్యటనలో ఫారెస్ట్ రేజ్ ఆఫీసర్ శ్రీని వాసరెడ్డి డిప్యూటీ ఫారెస్ట్ రేజ్ ఆఫీసర్ అనీల్‌కుమార్ యంపిపి పాలడుగు జోత్స్న యంపిడిఓ బి రామకృష్ణ నాయక్ తహశీల్ధార్ యం సూర్యారావు అధికారులు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో చోరీ

ప్రజాశక్తి-మైలవరం

మండలంలోని కొత్త గూడెం గ్రామంలోని ఓ ఇంటి లో శుక్రవారం తెల్లవారుజామున చోరి జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానిక చెందిన కుందుర్తి వెంకటేశ్వరరావు గురువారం తన పెద్దకుమార్తెను తీసుకుని కుటుంబ సభ్యులతో కలసి హైదరాబాద్ వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటి వచ్చి చూసే సరికి తలుపులు పగలగొట్టి వస్తువులన్ని చెల్లచెదురుగా పడి ఉండటంతో దొంగలు పడ్డారని గ్రహించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న మైలవరం సీఐ ఎల్ రమేష్, ఎస్సై రాంబాబులు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వివరాలు సేకరించారు. సుమారు. రూ. 1.50లక్షల నగదు, 150 గ్రాముల బంగారాన్ని చోరికి గురైనట్లు బాధితుడు వెంకటేశ్వరరావు తెలిపాడు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మైలవరం : గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం అంత రాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే లక్ష్యంతో సబ్ స్టేషన్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు జి.కొండూరు మండలంలోని కవులూరు గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సబ్ స్టేషన్ నిర్మాణ పనులను చేపడుతు న్నామన్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో లోఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమ స్యలు ఉండవన్నారు. అభివృద్ధి అనేది నిరంతం ప్రకియఅన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విఎంసిలో జనరల్ బదిలీలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలోని ఎస్టాబ్లిష్‌మెంట్, మినిస్ట్రీరియల్ విభాగాల్లో పని చేస్తున్న 36 మంది జూనియర్ అసిస్టెంట్స్‌ను సాధారణ బదిలీల్లో భాగంగా నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌బదిలీ చేశారు. 010 సెల్‌లోని అకౌంట్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న పి సూర్యప్రకాశరావు, సర్కిల్-1 (రెవెన్యూ) సెక్షన్‌లో పని చేస్తున్న కె అప్పలస్వామి, ఇ-4 సర్కిల్-3 (ఇంజినీరింగ్) విభాగంలో పనిచేస్తున్న కవితి శ్రీనివాసరావు, డిసి (ఆర్)చాంబర్‌లో జూనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్న కె లక్ష్మీ తదితర వివిధ సెక్షన్లలో పని చేస్తున్న 36 మంది బదిలీ అయ్యారు. అయితే బదిలీ అయిన సెక్షన్‌లో పని చేసేందుకు అనుభవం లేదని ఒకటి, రెండు సెక్షన్ల హెడ్స్ ప్రస్తుతానికి జాయిన్ చేసుకోవడానికి విముఖత చూపుతూ...రెండు, మూడు రోజులు ఆగమని చెప్పినట్లు తెలిసింది. కమిషనర్ బదిలీ చేసినా, కొన్ని సెక్షన్లకు సంబంధించి కనీస పరిజ్ఞానం లేకపోతే...రాబోయే రోజుల్లో మరిన్ని కష్టాలు పడాల్సి వస్తోందనే ఉద్దేశ్యంతో ఆయా సెక్షన్ హెడ్స్ ప్రస్తుతానికి వారి విభాగంలో చేర్చుకోకుండా ప్రస్తుతానికి ఆపినట్లు సమాచారం. కాగా సుధీర్ఘకాలంగా ఉద్యోగుల ప్రమోషన్లకు మోక్షమెన్నడో అనే దిశగా ఉద్యోగులు ఎదురు చూడాల్సిన పరిస్థితి విఎంసిలో తయారయింది. సుమారు 20 నుంచి 25 మంది వరకు జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందాల్సి ఉన్నా కానీ కోర్టు స్టే కారణంగా విఎంసిలో ప్రమోషన్ ప్రక్రియ గత కొంత కాలం నుంచి నిలిచిపోయిన విషయం తెలిసిందే. స్టేలో ఉన్న ఉద్యోగుల పదోన్నతుల కోర్టు స్టే అంశాన్ని వీలయినంత త్వరగా ఉన్నతాధికారులు పరిశీలించి పరిష్కరించాలని ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న అనేక మంది విజ్ఞప్తి చేస్తున్నారు.

త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు డివిజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎడిఎ) కెనడి తెలిపారు. స్థానిక మం డల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండల అధికారుల సమా వేశం జరిగింది. ఈసందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ఖరీఫ్ వరి కోత లు మొదలయ్యాయని, కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటుకు కొన్ని మార్గదర్శకా లతో ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింద న్నారు. కనీస నాణ్యత ప్రమాణాలకు లోబడి కామన్ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ. 2,040- గ్రేడ్-ఎ రకంకు రూ.2,060 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రక టించిందన్నారు. పిఎం



కిసాన్ ఈకెవైసి పెండింగ్ లో ఉన్న రైతులు ఈనెల 20 వ తేదీ లోపు ఈకెవైసి పూర్తి చేసుకోవా లని తెలిపా రు. ఈకార్యక్రమంలో, మండల వ్య వసాయ అధికారిణి పి.పద్మ, మండల స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-మైలవరం : ఎన్టీఅర్ జిల్లా కమిషనరేట్ పరిధిలోన మైలవరం సబ్ డివిజన్ పోలీసు అధికారిగా మారగాని రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవన్నారు. జూదా క్రీడలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


అభివృద్ధిలో రాజీలేని పోరాటం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామాల అభివద్ధిలో రాజీలేని పోరాటం చేస్తామని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. శుక్రవారం ఆయన గంపలగూడెం మండలం ఆర్లపాడులో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్క ఆర్లపాడు గ్రామంలో మూడు సంవత్సరాల్లో వివిధ సంక్షేమ పథకాలు అభివద్ధి పనుల విషయమై 13 కోట్ల 84 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామంలో 2,970 మందికి వివిధ స్కీముల ద్వారా నగదు చెల్లింపు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరాకుల త్రివేణి, తిరువూరు ఏఎంసీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యుడు కోట సామ్యూల్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సీనియర్ న్యాయవాది అన్నేపాక కాంతారావు కుమారుడు అన్నేపాక రాహుల్ అనారోగ్య కారణంతో మతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకష్ణ శుక్రవారం వారి గహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్నేపాక ప్రకాష్ రావు, అన్నేపాక సురేష్, అన్నేపాక కిషోర్, అన్నేపాక హరిబాబు, అన్నేపాక సుధాకర్ అన్నేపాక శ్రీనివాస్ రావు, కూచిపూడి సామెల్, కూచిపూడి బుజ్జిబాబు, ముల్లంగి మధు, ముల్లంగి కిషోర్, కూచిపూడి చిట్టి బాబు, పాతకోటి తేజస్, కూచిపూడి ఆనంద్ కుమార్, వసంత్ పాల్గొన్నారు.



రెండు ఇసుక లారీలు సీజ్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట సిఐ ఎ. నాగమురళి ఆధ్వర్యంలో చిల్లకల్లు ఎస్ఐ చిన్నబాబుకి వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గంద్రాయి గ్రామ శివారులో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో తెలంగాణకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను స్వాధీనం చేసుకొని ఖమ్మంకు చెందిన షేక్ రఫీ, అనవీణ సంతోష్‌లను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఓపెన్ డిగ్రీ ప్రవేశాలు గడువు పెంపు

ప్రజాశక్తి-నందిగామ : డాబీ బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బి.ఎ, బి.కామ్, బి.యస్.సి డిగ్రీ లో చేరటానికి 200 రూపాయల అపరాధ రుసుంతో ఈనెల 15వ తేదీ వరకు అవకాశం ఉందని కె.వి.ఆర్ కళాశాల అభ్యాసకులు సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ ఏలూరి పిచేశ్వర రావు తెలిపారు. 1వ,3వ,5వ సెమిస్టర్ విద్యార్థులకు అవగాహన తరగతులు నవంబర్ 12,13,20,27 తేదీ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తరగతులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

పసుపుకొమ్ములతో అలంకారం

ప్రజాశక్తి-వన్‌టౌన్ : చిట్టినగర్‌లోశ్రీ మహాలక్ష్మీ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీమహాలక్ష్మి అమ్మవారు పసుపుకొమ్ములతో చేసిన అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి 108 కే.జీ పసుపు కొమ్ములు లింగిపిల్లి శివశంకర్ - హిమబిందు దంపతులు,పిళ్ళా శ్రీకాంత్, పిళ్ళా తులసి రత్నాకర్ అందజేశారు. మాగంటి బాబు దంపతులచే అమ్మవారికి సారే సమర్పించారు. దేవస్థానం అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, సెక్రటరీ మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం మహాసభల జయప్రదానికి వినతి

ప్రజాశక్తి వీరులపాడు : ఈనెల18వ తేదీన జుజ్జూరులో జరిగే ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు అన్నారు. కౌలు రైతు సంఘం వీరులపాడు మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న చనుమోలు సైదులు మాట్లాడుతూ నేడు వ్యవ సాయం సంక్షోభంలో పడిందని, రైతులు ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా వ్యవసాయానికి ఇచ్చే సబ్సిడీలు ఎత్తివేయటం వల్ల ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోతు న్నాయన్నారు. కౌలు రైతుల సంఘం ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా సాధించుకున్న 2011 అధీ కత సాగుదారుల చట్టాన్ని ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి, భూ యజమాని సంతకం తప్పనిసరి చేస్తూ ఆంధ్రప్రదేశ్ పంటల సాగుదారుల హక్కు చట్టం తీసుకువచ్చిందన్నారు.. దీనితో ఎక్కువమంది భూ యజమానులు సంతకం పెట్టకపో వడంతో కౌలు కార్డుల సంఖ్య తగ్గిపోయిందనీ, కౌలు కార్డులు రాకపోవడం వల్ల ఈ క్రాప్ నమోదు, పంట రుణాలు సౌకర్యం, రైతు భరోసా, పంట నష్టపరిహారం, ఇన్పుట్ సబ్సిడీ పొందే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలో భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ కౌలుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈనె18వ తేదీన జుజ్జూరులో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమహాసభకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కౌలు రైతుల హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చాట్ల రవి, కౌలు రైతు నాయకులు కంభంపాటి హనుమంతరావు, ఉమ్మడి గురవయ్య, ఎం శ్రీనివాసరావు, చిన్నోడు ,సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న చనుమోలు సైదులు

వాహనాల్లో తనిఖీ

ప్రజాశక్తి-పెదపారుపూడి : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నాగ కళ్యాణి అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రతి ఒక్కరు లైసెన్స్ తప్పనిసరిగా పొంది ఉండాలని, అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు.

14న సెల్‌ఫోన్ వినియోగంపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 14న 'సెల్‌ఫోన్ వినియోగం-ఉపయోగాలు-నష్టాలు'పై అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నామని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు బి.వేణుకుమారి తెలిపారు. పమిడిముక్కల మండలం లోని తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ సెల్‌ఫోన్ నేడు నిత్యావసరమైందన్నారు. ప్రతి విషయానికీ సెల్ ఉపయోగించకుండా అవసరమైన పనులకు ఉపయోగిస్తే మేలు అని అన్నారు. అంతర్జాలం ద్వారా చెడు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. చెడుకు ఉపయోగిస్తే యువత, విద్యార్థులు పెడదారిన పడే అవకాశం ఉందన్నారు. ఎక్కువ సేపు సెల్‌ను ఉపయోగిస్తే రేడి యేషన్ వల్ల అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాకాంత పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి : టిడిపి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలో ఎన్ఆర్‌జిఎస్ నిధులు దుర్వినియోగంపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలనీ, అధికారులు ప్రొటోకాల్ పాటించాలని కోడూరు మండల టిడిపి నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం కోడూరు మండల టిడిపి కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశంలో మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో కొన్ని పనులు జరగకుండానే జరిగినట్లుగా చూపించి బిల్లులు చేసుకున్నారని పేర్కొన్నారు. మండలంలో గడిచిన రెండు సంవత్సరాల్లో రూ.7 కోట్ల పనులు జరగ్గా ఈవిషయంపై గురువారం స్థానిక ఎన్ ఆర్ జి ఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన బహిరంగ విచారణలో రూ.45,42,580 మాత్రమే నిధులు స్వాహా చేసినట్లు అధికారులు తెలిపారన్నారు. ఉపాధిహామీ పనుల్లో అవినీతి జరిగినందున ఉన్నతస్థాయి విచారణ జరిపి పూర్తి వివరాలు వెల్లడించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాగిత రామారావు, మద్దూరి కాంతారావు, బడే వీరబాబు, వేములపల్లి రాజేష్, బొడ్డు వెంకన్న, దావు చిన్నబాబు, మల్లాది ప్రసాద్, గంట్టా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారధి

ప్రజాశక్తి-ఉయ్యూరు

ధాన్యం సేకరణలో ఉన్న లోపాలను గుర్తించి నూతన విధానాన్ని రూపొందించి అమలుచేయడం ద్వారా రైతులకు మేలు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేపీ సారథి అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి నూతన విధానంపై ఆకునూరులో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ధాన్యం శాంపిల్సు సేక రణ ఏవిధంగా చేయాలి, తేమశాతం ఎలా పరీక్షిం చాలన్నది ప్రభుత్వం టెక్నికల్ అసిస్టెంట్లకు తర్ఫీదు ఇచ్చిందన్నారు. జిల్లా మండల. గ్రామ స్థాయి అధికారుల పర్యవేక్షణలో దాన్యం కొనుగోలు చేస్తారన్నారు. గతంలో తేమ శాతం 17 పరిమితం కా అంతకంటే ఎక్కువ శాతం ఉంటే బస్తాకు కిలో తగ్గించే వారని ప్రస్తుతం ఆరకిలో మాత్రమే తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు నిర్భయంగా వరికోతలు కోసి ధాన్యం అమ్ముకోవచ్చని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో భవకుమార్, సోలె సురేశ్, దాసేరవి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఫలితాలు విడుదల చేస్తున్న వర్శిటీ అధికారులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కష్ణా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల పరిధిలోనీ డిగ్రీ కోర్సు 2వ సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.బి. చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎల్.సుశీల పాల్గొన్నారు. యుజి రెండవ సెమిస్టర్ పునఃమూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకొనేవారు ఈనెల 23 వ తేదీ వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చనిపరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మాచారి తెలిపారు. పునః మూల్యాంకన వివరాలను వెబ్సైట్‌లో www.kru.ac.in పొందుపరచినట్లు తెలిపారు.

సమస్యలపై పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెడన : గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ నియోజక వర్గంలో చేసే అవినీతి అక్రమాలను, నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పోస్టర్ రూపంలో జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన పట్టణ శివార్లలో ఉన్న పెడన ఫంక్షన్హాల్‌లో విలేకరులతో మాట్లాడుతూ 'జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్లు' పేరిట పేదవాడికి జరిగిన అన్యాయాన్ని జగనన్న మోసం హ్యాష్ ట్యాగ్‌తో పెడన నియోజకవర్గంలోని మండలాల్లో ఉన్న జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణాలు జరుగుతున్న ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయాలని కార్యకర్తలకు సూచించారు. జనసేన పార్టీ క్రిష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి వరుదు రమాదేవి, మత్యకార వికాస విభాగం ఛైర్మెన్ ఒడుగు ప్రభాస్ రాజు, పెడన మండలం అధ్యక్షులు ఊసా వెంకయ్య, కత్తివెన్ను మండలం ఉపాధ్యక్షులు పాసం నగమల్లేశ్వర రావు పాల్గొన్నారు.



రెండో రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి, కత్తివెన్ను మండలాలకు దాళ్వా పంటకు నీరు ఇవ్వాలని పాత పంచాయతీ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు రెండవ రోజుకు చేరాయి. దాళ్వాకు నీరు ఇచ్చేవరకు ఈ దీక్షలు కొనసాగిస్తామని ముల్లపర్రు పంచాయతీ రైతులు పేర్కొన్నారు. కష్ణాజిల్లా రైతు సంఘ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, వంగల రాజు, గౌరిశెట్టి నారాయణ, ప్రత్తికొండ గౌరిశెట్టి, వెంకన్న, గౌరిశెట్టి శేఖర్, మాధవరావు, సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎం. భాస్కరయ్య

సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రజకుల పట్ల కుల వివక్ష, మహిళలు బాలికలపై అత్యాచారాలు, గ్రామ బహిష్కరణలు దాడులు కొనసాగటం సిగ్గుచేటని రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కౌతవరం గ్రామంలో శుక్రవారం కాటూరి గంటయ్య అధ్యక్షతన మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా సామాజిక రక్షణ చట్టం రజకులకు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి సోమశేఖర్, విన్నకోట పాములు, విన్నకోట శోభనాద్రి,, పాగోలు రాము, అవతారం రజక సంఘం చైర్మన్ విన్నకోట దుర్గాప్రసాద్, కార్యదర్శి కల్లేపల్లి సుగుణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

విద్యతోపాటు క్రీడా రంగాల్లో కూడా విద్యార్థులు ఉత్సాహం చూపాలని ఎంఈఓ కేటీవీఎస్ సుబ్రహ్మణ్యం కోరారు. మండలంలోని కౌతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని అన్వేష్ చంద్ర జ్ఞాపకార్థం వివిధ క్రీడా పోటీలు నిర్వహించి నగదు బహుమతులను అందజేశారు. క్రికెట్ పోటీలలో కౌతరం విద్యార్థులు విన్నర్స్ గా నిలవగా, వడ్లమన్నాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ధనస్సుగా నిలిచారు. వీరికి గుడివాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పి వినయ్ కుమార్ విన్నర్స్ కి కప్పుతో పాటు ఐదు వేల రూపాయల నగదు, రన్నర్స్ కప్పుతోపాటు 3000 రూపాయలు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టివిఎన్ఎల్ పద్మావతి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుని ఏ పద్మావతి, పీడీలు సిహెచ్ బాబురావు, వి రమణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని జగనన్న ఇళ్ల కాలనీలు



మాట్లాడుతున్న బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని జగనన్న కాలనీ, జగనన్న గ్రీన్ విలేజ్, జగనన్న టౌన్‌షిప్, జి ప్లస్ త్రీ ఇళ్లను అభివృద్ధి చేసి లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని ఇన్చార్జి బండి రామకష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన కాలనీలు నేటికీ అభివద్ధికి నోచు కోలేదని అన్నారు. వసతులు లేని లోతట్టు ప్రాంతాలను పేద ప్రజ లకు నివాసస్థలాలుగా ఇచ్చారని, వాటిని అభివద్ధి చేసుకునే స్తోమత పేద ప్రజలకు లేదని ప్రభుత్వమే వాటిని అభివద్ధి చేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మత్తి వెంకటేశ్వరరావు, పుగడవల చౌదరి, గడ్డం రాజు పాల్గొన్నారు.

కుంపటి సూర్యభగవంతరావు విగ్రహావిష్కరణ



మాట్లాడుతున్న వర్ల రామయ్య

ప్రజాశక్తి-ఘంటసాల : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ విశ్రాంత ఆచార్యులు కుంపటి సూర్యభగవంతరావు జీవితం ధన్యమైనదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామంలోని ఈపూరివానిగూడెంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ డప్పు కళాకారులు కుంపటి సూర్య భగవంతరావు విగ్రహాన్ని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావులతో కలసి వర్ల రామయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్న డప్పు కళకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన సూర్యభగవంతరావు విగ్రహాన్ని ఆవిష్కరించటం గర్వంగా ఉందన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ తన ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సూర్యభగవంతరావు పలువురికి ఆదర్శనీయులన్నారు. ఈ సందరభంగా టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం జనరల్ సెక్రటరీ దిరిశం బాలకోటయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, జడ్పి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, మాజీ జడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల, చల్లపల్లి మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, మోర్ల రాంబాబు, సర్పంచ్ లు పైడిపాముల కష్ణకుమారి, పొలిమేట్ల ఏసుబాబు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

● సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి కంచికచర్ల : ఈ నెల 13 న విజయవాడ సమీపంలోని నున్న గ్రామంలో జరగనున్న ఏపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా 8 వ మహాసభ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికుల సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షుడు బెజ్జం భూషణం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3 వేల మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారన్నారు. జవో నెంబర్ 551,132 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు, గుర్తింపు కార్డులు, నీ యస్, ఈ యస్ ఐ, అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, పాలకులు మాత్రం అమలు చేయకపోవటం వల్ల కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. టెండర్ విధానంతో పని లేకుండా, ఉద్యోగులుగా కొనసాగిం చాలని హైకోర్టు తీర్పును సైతం పాలకులు అటకెక్కించి, కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయించు కుంటున్నారన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల కనీస వేతనాలు అమలు చేయటంతో పాటు, ఉద్యోగులుగా గుర్తించాలని, నీ యఫ్, ఈ యస్ ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం, భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు. జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీ లలో పని చేస్తున్న పారిశుద్ధ్య, ఎలక్ట్రికల్, నీటి సరఫరా సిబ్బంది, స్వచ్ఛ భారత్ సిబ్బంది పాల్గొన్న జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి చోడవరపు సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల తో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి హెచ్ శ్రీనివాస్

నేటి నుండి సిపిఎం పోరుబాట

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం
కొండపల్లి మున్సిపాలిటీలోని స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమం శనివారం సాయంత్రం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సత్యమ్మతల్లి గుడి దగ్గర నుండి శ్రామిక నగర్ కొత్తగేటు వద్ద నుండి పోరుబాట కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి ఎం మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభ సూచికంగా ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ పోరుబాటను ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ సభ్యులు పార్టీ సభ్యులు శ్రేయోభిలాషులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

జగనన్న కాలనీల్లో పెద్ద స్కాం : జనసేన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జగనన్న కాలనీలు రాష్ట్రంలోనే పెద్ద స్కాం అని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ ఈ నెల 12, 13, 14 తేదీల్లో "జగనన్న ఇళ్లు- పేదలందరికీ కన్నీళ్లు" జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీల పేరిట పేదవాడికి అన్యాయం జరుగుతుందన్నారు. జగనన్న మోసం హ్యాష్ ట్యాగ్‌తో ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాస్‌రావు, రాము, గుప్తా, కొరగంజి వెంకటరమణ, షేక్ అమీర్ భాష, ప్రదీప్ రాజ్, జల్లి రమేష్, రెడ్డిపల్లి గంగాధర్, ఏలూరు సాయి శరత్, సోమి గోవింద్, నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం : సర్పంచ్

ప్రజాశక్తి-గంపలగూడెం : మండలంలోని ప్లాస్టిక్ కవర్లను నిషేధించి, ప్రజల ఆరోగ్యం కలుషితం కాకుండా చూసుకోవడం మన బాధ్యతని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ తెలిపారు.



శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గంపలగూడెం టౌన్ వర్తక సంఘం నాయకులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పుల్లమ్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ పోటీపడి ముందుకు రావాలని కోరారు. ఈవో గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గంపలగూడెం ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు చారు గుండ్ల వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు కోరుకొండ రామ మధుబాబు, సెక్రెటరీ సముద్రాల నరేంద్రరావు పాల్గొన్నారు.

పవర్‌గ్రిడ్ ప్రాజెక్టు రైతులకు నష్టపరిహారం : జెసి

ప్రజాశక్తి-విజయవాడ: పవర్‌గ్రిడ్ ప్రాజెక్టు స్థల సేకరణలో భాగంగా విజయవాడ రూరల్ మండలం కుందావారి కండ్రిక గ్రామ రైతులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, సబ్ కలెక్టర్ అదితి సింగ్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కొరకు నిర్మించే పవర్‌గ్రిడ్ ప్రాజెక్టుకు రైతులు సహకరించాలని కోరారు. రైతుల పొలాలు మీదుగా పవర్ తీగలు, పోల్స్ వేసే భూములు సేకరణలో నష్టం లేకుండా ప్రస్తుత పంట నష్టంతో పాటు భూమికి సంతృప్తి కరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆయా సర్వే నంబర్ల ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం చెల్లించే ధరలో ఏ ఒక్కరికి నష్టం జరగదన్నారు. దీనిపై రైతులు తమ అభిప్రాయాలు అభ్యంతరాలలు సమస్యలు ఉన్నట్లయితే రైతులు గ్రామంలో సమావేశం నిర్వహించుకుని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గతంలో నేషనల్‌హైవేకి సంబంధించిన పనుల్లో గ్రామం నష్టపోయిందని నేషనల్ హైవేకు సర్వీస్‌రోడ్ ఏర్పాటు చేయాలని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా గ్రామాన్ని సందర్శించి సర్వీస్ రోడ్డు ఏర్పాటు పై పరిశీలిస్తున్నామని అన్నారు. సమావేశంలో రూరల్ తహశీల్దార్ శ్రీనివాస్‌నాయక్, లాంకో, నేషనల్ హైవే ప్రతినిధులు జగన్‌మోహన్‌రావు, లత, పవర్‌గ్రిడ్, ట్రాన్స్కో ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



మొబైల్ అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం ఐరన్ మార్కెట్ రామాలయం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ కేశినేని శివనాథ్ చిన్ని ఆధ్వర్యంలో శుక్రవారం మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా భోజనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి బుద్ధా వెంకన్న, తెలుగుదేశం పార్టీ బిసి మైనార్టీ నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా సహకారంతో పశ్చిమ నియోజకవర్గంలో నడుస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్‌ను బుద్ధా వెంకన్న చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పత్తి నాగేశ్వరరావు, పెద్ది సతీష్, పెద్ది శ్రీను సాదరబోయిన ఏడుకొండలు, పేరాబత్తుల రమణ, నాగోతి రామారావు, గణపా రాము, కొట్టేటి హనుమంతరావు, ఈగల సాంబ, తుపాకుల రమణమ్మ, వల్లభనేని ప్రసన్నలక్ష్మీ, పేరం సత్యనారాయణ, డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో శు క్రవారం నాసా కిట్లను విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను ఇప్పటినుంచే నాసా లాంటి ప్రయో గాత్మక కార్యక్రమాలకు ప్రోత్సహించడం సంతోషంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీకష్ణ, వినోద్ కుమార్, ప్రిన్సిపల్ లావణ్య, డీన్ కష్ణ, నాసా ఇంచార్జ్ నరసింహారావు, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, కిషోర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన జగనన్న క్రీడా సంబరాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట
స్థానిక జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ క్రీడా మైదానం నందు జరుగుతున్న జగనన్న క్రీడా సంబరాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నియోజకవర్గ స్థాయిలో గెలిచిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న క్రీడా సంబరాలను ఏర్పాటు చేశారని, నియోజకవర్గ స్థాయిలో జరిగిన కబడ్డీ, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ మొత్తం పోటీలలో స్త్రీలు, పురుషులు కలిపి 73 మంది విజేయతలుగా నిలిచారన్నారు. త్వరలో జరగనున్న జిల్లా, జోన్, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్న జగ్గయ్యపేట క్రీడాకారులు సమర్థవంతంగా ఆడి విజేతలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు బద్దు నాయక్, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య పాల్గొన్నారు.


విజేతలతో ఎమ్మెల్యే ఉదయభాను

13న విజయవాడలో శ్రామిక మహిళా జిల్లా సదస్సు

ప్రజాశక్తి-కంచికచర్ల : ఈ నెల 13న విజయవాడలోని రాణిగారి తోటలో గల సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా శ్రామిక మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ కమల, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సి హెచ్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సదస్సులో చర్చించి, వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సదస్సులో శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ కె ధనలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎ వెంకటేశ్వర రావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారన్నారు. జిల్లాలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళలు పెద్ద ఎత్తున హాజరై సదస్సు ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆజాద్‌కు నివాళి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతరత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135 జయంతి సందర్భంగా పాతబస్తీ పంజా సెంటర్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం కేకు కట్ చేశారు. మసీదు ఇమాములను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కొండపల్లి బుజ్జి, కార్పొరేటర్లు అబ్దుల్ హర్షద్ అకిబ్, ఇర్ఫాన్, శీరంశెట్టి పూర్ణచం ద్రరావు, రెహామతున్నిసా, 50 డివిజన్ ఇంచార్జ్ బంక విజయ, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షుకుర్, నాహీద్, ఇమామ్ ఖాన్, రెహామాన్ ఖాన్, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు విడుదలకు యుటిఎఫ్ డిమాండ్


మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-నందిగామ : ఉపాధ్యాయుల డీఎ, ఎరియర్స్, పిఆర్సీ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని యుటిఎఫ్ ఎన్టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నందిగామ యుటిఎఫ్ కార్యాల యంలో నందిగామ, చందర్లపాడు మండలాల యుటిఎఫ్ శాఖ సమావేశం యుటిఎఫ్ ఎన్టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వర వెంకటేశ్వ రరావు మాట్లా డుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ సిపిఎస్ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల పిఎఫ్ రుణాలు, ఎపిజిఎల్ఐ రుణాలు,మెచ్యూరిటీ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. ఈసమావేశంలో నందిగామ, చందర్లపాడు మండల యుటిఎఫ్ అధ్యక్షులు గోనేగుంట్ల యలమందయ్య, చిన్నం నరసింహారావు, గంగరాజు, బి.శ్రీనివాసరావు, మురళీ కష్ణ, బి.రమణయ్య, ఎం.కోటేశ్వరరావు, జి.జక్కన చార్యులు, పిఎస్. హరనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ప్రతి నెలా నిర్వహిస్తున్న గ్రామదర్శినిలో అధికారులు గుర్తించిన సమస్యలను వివిధ శాఖల సమన్వయంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులకు సూచించారు. శుక్రవారం స్పందన సమావేశపు హాలులో గత అక్టోబర్ నెలలో నిర్వహించిన గ్రామదర్శినిలో గుర్తించిన సమస్యలు, వాటిని పరిష్కరించిన విధానంపై ప్రత్యేక అధికారులతో శాఖల వారీగా ఆయన సమీక్ష నిర్వహించారు. అత్యధికంగా జిల్లా పంచాయతీ 439, విద్యాశాఖ 314 సమస్యలను గుర్తించగా మొత్తంగా కలిపి వివిధ శాఖలు 1,582 సమస్యలను ప్రత్యేక అధికారులు గ్రామదర్శినిలో గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 14న నిర్వహించిన మొదటి గ్రామదర్శినిలో అధికారులు అంకిత భావంతో పని చేశారన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ఉమ్మడి ఫిర్యాదులను గుర్తించి ప్రాధాన్యత పనులకు పరిష్కారం చూపాలన్నారు. గత గ్రామదర్శినిలో అంకిత భావంతో పని చేసిన అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. సర్పంచ్లు, వార్డుమెంబర్లు ఈ కార్యక్రమంలో పాలుపంచుకునే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు.ప్రతి నెల గ్రామదర్శినిలో పరిష్కరించిన సమస్యల రిపోర్టును, అభిప్రాయాలను కలెక్టరుకు సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళికాధికారిణి వై. శ్రీలత, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు డివిజన్ల ఆర్ డివోలు ఐ.కిషోర్, పి.పద్మావతి, విజయకుమార్, జిల్లా పంచాయితీ అధికారి నాగేశ్వరనాయక్ జిల్లా ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో శుక్రవారం నిరుపేద కుటుంబాలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ



కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. అడుసుమిల్లి పాండురంగారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 80 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజా, వి సుబ్బారావు చౌదరి, ఎస్ పరంధామయ్య, జే మోహన్ రావు, సుబ్రహ్మణ్యేశ్వర, వీ రవీంద్ర, వి బాపయ్య, డి రామకష్ణ, విశ్వం, పి ఎస్ టి లు, మరియు దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దక్షిణ కాశీలో అన్నదానం

ప్రజాశక్తి-మోపిదేవి

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన మండల పరిధిలోని పెద్దకళ్ళే పల్లి శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి



సన్నిధిలో కార్తీకమాసం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పెదకళ్ళేపల్లి గ్రామస్తులు ఉయ్యూరు నరసింహారావు దంపతులు,మూరాల వెంకటేశ్వరరావు దంపతుల సహకారంతో ప్రేమతో పెదకళ్ళేపల్లి, స్నేహ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో 100 మందికి పైగా భక్తులకు అన్నదానం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, వివిధ ప్రాంతాల నుండి శ్రీ దుర్గా ,పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి సన్నిధికి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

యుబిఐ 104 వ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమాన్ జంక్షన్ యూనియన్ బ్యాంక్‌లో సీనియర్ మేనేజర్ రాళ్ళపాటి సుబ్రహ్మణ్యం ఆధ్యర్యంలో ఘనంగా జరిగాయి. బ్యాంక్ మేనేజర్ మాట్లాడారు. ఖాతాదారులతో పాటు బ్యాంక్ సిబ్బంది దీప్తి, రాహుల్, నాగార్జున, కష్ణ తదితరులు పాల్గొన్నారు. .

నాటుసారా అమ్మకాలపై సదస్సు

ప్రజాశక్తి-కోడూరు

జిల్లా ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు కోడూరు మండల పరిధిలోని పిట్టలంక గ్రామంలో అవనిగడ్డ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అలీ ఆధ్వర్యంలో నాటుసారా తయారీ, అమ్మకాలపై గ్రామ ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి, గుట్కా, కోడి పందాలు, పేకాటలు సంబంధించిన నేరాలపై సమాచారాన్ని 14500కు తెలియజేయాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ బి.ప్రభాకరరావు, సెక్రటరీ వి.కుమార్, వీఆర్వోలు, సచివాలయ పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

28న ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి-గన్నవరం

ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గన్నవరం స్థానిక యూనిట్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఎన్నికల అధికారి ఎం.రాజుబాబు అన్నారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు. అధ్యక్ష కార్యదర్శితో పాటు మరో 9 పోస్టులకు ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఉత్సాహంగా మహిళా టేబుల్ టెన్నిస్ టోర్నీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్శిటీలో శుక్రవారం అంతర్ కళాశాలల మహిళా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్, వర్శిటీ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో వర్శిటీ అనుబంధ కళాశాలలకు సంబంధించిన పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు. వర్శిటీ ఉపకులపతి, స్పోర్ట్స్ బోర్డ్ కమిటీ చైర్మన్ ఆచార్య కె బి చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక నుంచి వర్శిటీ అనుబంధ కళాశాలకు సంబంధించిన క్రీడా కార్యక్రమాలను కూడా వర్శిటీలోనే జరిగే విధంగా చూడాలన్నారు. టోర్నీలో పాల్గొన్న విద్యార్థులకు కూడా రిజిస్ట్రేషన్ ఫీజును రద్దుచేశారు. మహిళా టోర్నీలో విజేతలుగా విజయవాడకు చెందిన కె వి ఎస్సార్ స్కోప్స్ విద్యార్థినులు నిలిచారు. రెండో స్థానంలో సిద్ధార్థ మహిళా కళాశాల,మూడో స్థానంలో వర్శిటీ క్యాంపస్‌లోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు నిలిచారు. వర్శిటీకి మహిళా టేబుల్ టెన్నిస్ జట్టును ఎంపిక చేయగా వాళ్లలో కేబీఎన్ కళాశాలకు చెందిన కాజల్ సునార్, సిద్ధార్థ మహిళా కళాశాలకు చెందిన నజీరబీ, కె వి ఎస్ ఆర్ స్కోప్స్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గాయత్రి, పవిత్ర,దివ్య సరోజ ఎంపికైనట్టు మహిళా టేబుల్ టెన్నిస్ చైర్మన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం బాబు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రెక్టార్ ఆచార్య డి.సూర్యచంద్రరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం రామిరెడ్డి,స్పోర్ట్స్ బోర్డ్ కమిటీ సెక్రెటరీ, కన్వీనర్ డాక్టర్ ఆర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో రాష్ట్రీయ శిక్ష దివాస్ వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రీయ శిక్ష దివాస్ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అన్నపరెడ్డి గోపాలకష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చరిత్ర అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తొలుత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా సాధికారత విభాగము జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈచ్ వన్ టీచ్ వన్ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ సామాగ్రిని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఎం.డి హాజీ బిగ్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి శాంతకుమారి, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి ఎ.వీర కుమారి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి బి సంధ్య, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి.రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జే.ప్రభుదాస్ తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో అవినీతిని నిగ్గు తేల్చాలి : జనసేన

ప్రజాశక్తి కోడూరు

కోడూరు మండలంలో జగనన్న లేఔట్ లో రూ.45 లక్షలు అవినీతి జరిగిందని పైకి చెబుతున్నప్పటికీ అది దాదాపు కోటి రూపాయలు పైగా ఉంటుందని అంత పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పిట్టలంక గ్రామంలోని ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమాన్ని అందరు కూడా విజయవంతం చేయాలని, ఈనెల 12 ,13 ,14 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని కోడూరు మండల వ్యాప్తంగా చేపడుతున్నట్లు తెలిపారు. .ప్రతి జగనన్న కాలనీ లేఔట్ లో ఇళ్ల స్థలాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక గ్రామ ఉప సర్పంచ్ బావిశెట్టి ప్రభాకర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు జరుగు ఆదినారాయణరావు, పార్టీ సీనియర్ నాయకులు సంగా వెంకట కష్ణారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు ధూళిపూడి శేఖర్ ,పరిశె సుబ్రమణ్యం, పార్టీ కార్యదర్శి రేపల్లి మహేష్, పార్టీ నేతలు కొల్లూరి కోటేశ్వరరావు, ముళ్ళపూడి లీలా కష్ణ, కడవకొల్లు రాజేష్, దండే శివరామకష్ణ, కంచర్లపల్లి వెంకటకష్ణ ,పేర్ని మనోహర్ రావు, పేర్నివెంకట రంగారావు, పరిసే వీరరాఘవయ్య, తోట రాజేష్, గాజుల అయ్యప్ప, శ్రీనివాసరావు, అచ్చయ్య, వెంకటేశ్వరరావు, బండే వెంకట సుబ్బారావు, బండే రాము, నడకుదుటి రత్నారావు, కోట వెంకటేశ్వరరావు, కొప్పుల నరసింహారావు, గుడివాక శివరామకష్ణ, మర్రే కన్నయ్య, పాగోలు బుల్లి కోటయ్య, తండు శ్రీరాములు, సిరివెళ్ల శంకర్రావు పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న ఇళ్ల పరిశీలన : జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు శని, ఆది, సోమవారాల్లో 'జగనన్నఇల్లు..పేదలందరికీ కన్నీళ్లు' జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగనన్న కాలనీల పేరట ఇళ్ల పంపిణీలో పేదవాడికి జరిగిన అన్యాయాన్ని జగనన్న మోసం హ్యాష్ ట్యాగ్‌తో ఫొటోలు, వీడియోలు అప్లోడ్ చేసి ప్రభుత్వ అవినీతిని నిర్లక్ష్యాన్ని రాష్ట్రంలోనే జగనన్న కాలనీలో జరిగిన అతిపెద్ద స్కాం ప్రపంచానికి తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఆరు మండలాల్లో జగనన్న కాలనీలు పరిస్థితులు పరిశీలించి సోషల్ ఆడిట్‌ను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణకు అందిస్తామన్నారు. అవనిగడ్డ మండలంలో ఈ నెల 12న అశ్వరావు పాలెం, మోదుమూడి, రామచంద్రపురం, రామకోటిపురం,దక్షిణ చిరువోలు లంక గ్రామాల్లో పర్యటిస్తామని వివరించారు. 13న తుంగల వారి పాలెం వేకనూరు, ఎడ్లలంక, పులిగడ, అవనిగడ్డ గ్రామాల్లో సందర్శిస్తారన్నారు. 14న సచివాలయాలను సందర్శించి వారి వద్ద నుండి వివరాలు సేకరిస్తారన్నారు.

ఎంఇఒపై ఎంపిడిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండలంలోని తోట్లవల్లూరు శివారు కలాస్ మాల పల్లెలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ దేవరపల్లి వరప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు. ఆయన భార్య దేవరపల్లి రుద్రమ్మ శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వరరావుపై మండల అభివద్ధి అధికారి టి. స్వర్ణలతకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. తన భర్త వరప్రసాద్ గత సంవత్సరం డిసెంబర్ నెలలో గుండెపోటుతో మృతి చెందాడని, విద్యాశాఖ కార్యాలయం నుంచి రూ.15 వేలు మాత్రమే మట్టి ఖర్చుల నిమిత్తం అందించారని, తన భర్త చ ని ఎ ం ం ం న ం వ త్స ర కా ల ం గడుస్తుందని, తమ కుటుంబానికి రావాల్సిన ఫ్యామిలీ పెన్షన్ పత్రాలను పూర్తి చేసి ఎంఈఓ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవడానికి వెళ్ళగా ఎంఇఒ కార్యాలయంలో ఎవ్వరూ సహకరించటం లేదని పేర్కొన్నారు. ఎంఇఒ జి.వెంకటేశ్వరరావు కనీసం సమాధానం కూడా చెప్పడం లేదని వాపోయారు. సంవత్సరకాలం నుంచి తమ అర్జీ పత్రాలను పట్టుకుని ఎంఈఓ కార్యాలయం చుట్టూ తిరిగిన తమ గోడు వినిపించుకోవడంలేదని, పెన్షన్ రాకపోవడం వలన దిక్కు తోచని స్థితిలో తమ కుటుంబం ఉందని,తమకు న్యాయం చేయాలని ఎంపీడీవోను వేడుకొన్నారు. దీంతో ఎంపీడీవో టీ.స్వర్ణలత ఎంఈఓ కార్యాలయ సిబ్బందిని పిలిచి మాట్లాడారు. ఎంఇఒ కార్యాలయం పై అనేక ఫిర్యాదులు వచ్చాయని,పనులు సక్రమంగా చేయాలని హెచ్చరించారు. వీరి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తమ సమస్యను పరిష్కరిస్తామని, పెన్షన్ త్వరలో వచ్చేలా చర్యలు తీసుకుంటామని రుద్రమ్మకు ఎంపీడీవో స్వర్ణలత హామీ ఇచ్చారు.



ఎంఇఒతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

పేదలందరికీ సంక్షేమ ఫలాలు : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో శుక్రవారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్రప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరావు, రాంబాబు, మేరుగు సుబ్బారావు, మేరుగ లక్ష్మి, యేనుగు మస్తానరావు, దాసరి చంద్రపాల్, శౌంరి వెంకటేశ్వరరావు, అగినపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, ఆలీ, అజిత్ లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

రోగులకు ఆరోగ్యశ్రీ సేవలందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో రోగులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, నగదు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు హెచ్చరించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అమలుపై నగరంలోని కలెక్టరేట్ పింగళివెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి క్రమశిక్షణా సంఘం సమావేశం (డిస్టిక్ట్ డిసిప్లినరీ కమిటీ మీటింగ్) జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధ్యక్షతన ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుప్రతి యాజమాన్యాలతో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యశ్రీ పథకంలో ప్రతీ పేదవానికి కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని అమలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా 3,255 చికిత్స మరియు శస్త్రచికిత్సలకు ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. చికిత్స ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చేది రానిది నిర్ధారణ చేసే సమయాన్ని జాప్యం లేకుండా వేగవంతం చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకం నెట్ వర్క్ ఆసుపత్రులలో నిబంధనలను అతిక్రమించి అక్రమ వసూలుకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కమిటీ కన్వీనర్, జిల్లా కో-ఆర్డినేటర్ డా.జె.సుమన్, కమిటీ సభ్యులు ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటి జిల్లా అధ్యక్షులు డా. జి.సమరం, డియంహెచ్‌వో డా. యం.సుహాసిని, ఆసుపత్రుల జిల్లా కో-ఆర్డినేటర్ డా.కెవి లక్ష్మీకుమారి పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

ఓర్పుతో కూడిన కృషితోనే ఉన్నతస్థానం

వెళ్తామన్నారు. తొలినాళ్లలో తాను ఆంధ్ర పత్రిక పేపర్‌కు లేఖలు రాసేవాడనినీ అలా మొదలైన ఉద్యమం జర్నలిజం వరకు వెళ్లిందని గుర్తుచేశారు. కాకాని సాంబశివరావు ఆ రోజుల్లో ఈనాడు పత్రికలో పనిచేసే వారిని ఆయన తీసుకెళ్లి తనను పత్రికా రంగానికి పరిచయం చేశారని తెలిపారు. వారం రోజులపాటు హిందూ పేపరు ఇచ్చి దానిని తెలుగులో ట్రాన్సులేట్ చేయమని చెప్పారని వివరించారు. తనకు అప్పట్లో ఇంగ్లీషు పెద్దగా రాదని అయినా నేర్చుకుని ఇంగ్లీషును తెలుగులోకి మార్చు చేసి గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం మన విధి అని పిల్లలకు స్పష్టం చేశారు. అనేక కారణాలతో తాను విభిన్న రంగాల్లోకి వెళ్లానని, పత్రికా రంగంతోపాటు టీవీ రంగంలో కూడా పనిచేసినట్లు తెలిపారు. ఓర్పు, నేర్పు, కషి, మంచి మనస్తత్వం కలిగి ఉంటే అవకాశాలు మనని వెతుక్కుంటూ వస్తాయని చెప్పారు. ఇప్పటివరకు అవకాశాలన్నీ ఆ విధంగానే తనకు వచ్చాయని తెలిపారు. ఏ రంగంలో ఉన్నా ముందుగా దానిని అధ్యయనం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ప్రయోజనాలు విడిపోయిన తర్వాత రాష్ట్రాల ప్రయోజనాలు మీద ఒక ప్రత్యేక పుస్తకాన్ని ఎవ్వరూ తేలేని విధంగా తాను తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 1952 నుండి 2009 వరకు అసెంబ్లీల్లో జరిగిన ప్రతి అంశాన్ని పుస్తకం, పత్రికల ద్వారా తాను చదివినట్టు వివరించారు. గొప్ప నవలలు, పుస్తకాలు రాసిన వాళ్ళ ముందు తాను ఒక అణువు లాంటి వాడినినీ ఈ అణువుకి ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి కట్టబెట్టడం ద్వారా ఎంత గొప్ప కీర్తిని తెచ్చిపెట్టిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కళాశాల యాజమాన్యం తరఫున ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చేతుల మీదుగా కొమ్మినేని దంపతులను దశ్యాలువాతో సన్మానించారు. దెందులూరు నుంచి జర్నలిస్టుల సంఘం నాయకులు వచ్చి కొమ్మినేనిని దశ్యాలువాతో సన్మానించారు. ఆ తర్వాత కళాశాల టాపర్ విద్యార్థులకు నగదు రివార్డులను కొమ్మినేని చేతుల మీదుగా పంపిణీ చేశారు. గన్నవరం స్రవంతి హైస్కూలులో ఉపాధ్యాయులతో ముఖాముఖీ మాట్లాడారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య కొమ్మినేనిని కలిసి దుశ్శాలువాతో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. ఏపీ ప్రెస్ అకాడమీ కార్యదర్శి, బాలగంగాధర్ తిలక్, స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకష్ణ, గన్నవరం ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలతోనే హక్కులకు రక్షణ

సరసన నిలిచిందన్నారు. కరోనాను ఎదుర్కొవడంలోనూ ముందుందన్నారు. రాష్ట్రంలో మతసామరస్యాన్ని కాపాడుతోందన్నారు. ఈ రెండు విధానాల్లో ఉన్న తేడాను కార్మికుల నివాస ప్రాంతాల్లో వివరించి కార్మికులందని రాజకీయంగా చైతన్యం చేయాలన్నారు. సాయిబాబా మాట్లాడుతూ మహాసభలో తీసుకున్న కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులను ఐక్యం చేసి రాబోయే రోజుల్లో హక్కుల సాధనకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలన్నారు. మహాసభకు వి.ఉమామహేశ్వరరావు, అనసూయ, ఎన్ రమణరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. గౌరవాధ్యక్షులు సనకా సుబ్బారావు తదితరులు మహాసభలో పాల్గొన్నారు.

భూములు మరొకరికి కేటాయించడంపై ఆందోళన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: తమకు కేటాయించిన భూములు మరొకరికి కేటాయించడం తగదని మూలపాడు ఎస్‌సి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూలపాడు త్రిలోచనాపురం గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి తరగతులకు చెందిన మూడు అసోసియేషన్లకు కృష్ణానదీ తీర ప్రాంతంలోని సర్వే నెంబర్ 209లో సుమారు 354 ఎకరాలు రైతులు సాగు చేస్తున్నారు. వాటిలో నుంచి ఇప్పుడు కొత్తగా మరో అసోసియేషన్‌కు 57 ఎకరాలు అధికారులు కేటాయిం చారు. దీనిని వ్యతిరేకిస్తూ దీక్ష చేపట్టిన మూలపాడు రైతులను జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ (గాంధీ) పరామర్శించి వారికి మద్దతు ప్రకటించారు. రైతులకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మూలపాడు దళితులకు చెందిన 57 ఎకరాలు మరొకరికి కేటాయించిన వ్యవహారం ఎమ్మార్వోకు తెలియకుండా జరిగిందా అని ప్రశ్నించారు. దళిత ప్రజలని మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఇరిగేషన్ శాఖకు లీజుకు ఎందుకిచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో సూర్యారావు మాట్లాడుతూ దళితుల భూమి దళితులకే చెందేలా చూస్తామన్నారు. రీసర్వే చేసి ఎవరి భూమి ఎంత అనేది పరిశీలిస్తామన్నారు.



తహశీల్దార్‌తో మాట్లాడుతున్న ఉమా

ముదురుతున్న గాలిబ్ షాహీద్ దర్గా కమిటీల వివాదం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ భవానీపురంలోని హజరత్ సయ్యద్ గాలీబ్ షాహీద్ దర్గా కమిటీల వివాదం రోజు రోజుకు ముదురుతుంది. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు, ముజువర్ల కుటుంబ సభ్యులు శుక్రవారం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయం వద్ద ఆందోళన చేశాయి. తమకు న్యాయం చేయాలని వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు రోజుల క్రితం ఛైర్మన్ సమక్షంలో రెండు కమిటీల సభ్యులు వాగ్వాదంకు దిగారు. ఆరేళ్లుగా కొనసాగుతున్న కమిటీని రద్దుచేసి ముజవర్లు ఎన్నుకున్న కమిటీ ప్రాతిపాదనను ఛైర్మన్ స్వీకరించడంలేదని ఆరోపించారు. మూడు నెలల క్రితం నియామకమైన కమిటీకే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నూతన కమిటీ సభ్యుడు రహీమాన్ మాట్లాడుతూ దర్గాకు కమిటీ మూడేళ్ల మాత్రమే కొనసాగుతుందని, కానీ పాత కమిటీ అరేళ్లుగా కొనసాగుతుందన్నారు. న్యాయ స్థానంలో కొన్ని కేసులు ఉండటంతో అదే కమిటీ కొనసాగిందన్నారు. భవానీపురంలోని ముజవర్ల సమావేశం ఏర్పాటు చేసుకుని డైరెక్ట్ మేనేజ్ మెంట్ కింద కమిటీ ఏర్పాటు చేసుకుని ఛైర్మన్ ప్రతిపాదనకు ఇచ్చిన స్పందించడం లేదన్నారు. పాత కమిటీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఛైర్మన్ పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఛైర్మన్ సానుకూలంగా స్పందించి ముజవర్లు ఎన్నుకున్న కమిటీ ప్రతిపాదన నూతన కమిటీని స్వీకరించాలని కోరారు. తమకు న్యాయం జరక్కపోతే పెద్దఎత్తున ఆందోళనకు చేపడతామన్నారు. అనంతరం ముజవర్లు, కమిటీ సభ్యులు, మహిళలు స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావును కలిసేందుకు ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంకు తరలి వెళ్లారు.

ఆహార భద్రతా చట్టం అమలుకు సహకరించాలి

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప రెడ్డి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా), మచిలీపట్నం రూరల్

అర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కల్పించడానికి జాతీయ ఆహార భద్రత చట్టాన్ని అమలు అయ్యేందుకు అధికారులు సహకరించాలని కమిషన్ చైర్మన్ సి.హెచ్. విజయ ప్రతాప రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశపు మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అవగాహన సదస్సును వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార కమిషన్ చైర్మన్‌గా ఇంతవరకూ 19 జిల్లాలలో పర్యటించి సుమారు 400 సెంటర్లను తనిఖీ చేసి కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్న లోటుపాట్లను గుర్తించి చర్యలు తీసుకున్నామన్నారు. గత రెండు రోజులుగా కృష్ణజిల్లాలో పెనమలూరు , పోరంకి, ఉయ్యూరు , వక్కలగడ్డ, చల్లపల్లి, మోపిదేవి, మచిలీపట్నం, పాతేరు, రుద్రవరం, పోలాటితిప్ప గ్రామాలను పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రతకు అమలు చేస్తున్న పథకాల ద్వారా నిరుపేదలైన లబ్ది దారులకు అందుతున్న ప్రయోజనాలను పరిశీలించానన్నారు. పెనమలూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో రేషన్ దుకాణాల వద్ద గరీబ్ కళ్యాణ్ యోజన బియ్యం గుర్తి బోర్డులు పెట్టడం లేదని, వక్కలగడ్డ గ్రామంలో రేషన్ దుకాణంలో కందిపప్పు 2022 జూలై నెల స్టాక్ ఉండటం గమనించామన్నారు. దేశాయిపేటలో నూనె ప్యాకెట్లపై మే నెల 2022 స్టాక్ ఉండన్నారు.నవంబర్ 22 వ తేదీతో అవి ఎక్స్పైర్ డేట్ ఉండన్నారు. 6 నెలల క్రితం పంపిణి చేయాల్సినవి ఇప్పుడు అక్కడ ఉండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి దష్టిలో ఉంచుకోవాలన్నారు. పోరంకిలో రెండు



పరిశీలిస్తున్న ప్రతాపరెడ్డి

అంగన్వాడీ కేంద్రాలు ఒకే చోట నిర్వహిస్తున్నారని హాజరు శాతం 51 ఉందని ఆప్ లో ఏ అటెండెన్స్ ఉందో అదే రిజిస్టర్ మాన్యుల్ అదే ఉండాలని , ఏదైనా పిర్యాదు వస్తే, పైనుంచి ప్రింటు తీసుకోని వస్తామని, భవిష్యత్తులో లబ్దిదారుల ఇళ్లకు సైతం వెళ్లి వారు ఎప్పుడెప్పుడు వెళ్లారో తెల్సుకుంటామన్నారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు , సిడిపిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిషోర్, ఉపసంచాలకులు పి.సురేష్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ. కిషో ర్, డి ఎస్ ఓ కె. పార్వతి, ట్రైనీ కలెక్టర్ చైతన్య, డిఇఓ తాహేరా సుల్తానా, డిఎంహెచ్ఓ జీ. గీతాబాయి, ఐసిడిఎస్ పి డి ఎస్. సువర్ణ, సాంఘిక సంక్షేమశాఖ డిడి కె. సరస్వతి పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

ఆజాద్ సేవలు చిరస్మరణీయం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)

దేశ విద్యారంగ అభివృద్ధికి భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితాన్ని యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జనాబ్ భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135 వ జయంతి వేడుకలతో పాటు మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ చైతన్య, ఏ ఎస్పి, ఆస్మా పర్వీన్, ఆర్డీవో ఐ కిషోర్, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ ముస్తఫా (అచ్చభా) జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఖాజా మస్తాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అబ్దుల్ రబ్బాని, చల్లపల్లి ముస్లిం మైనార్టీ నాయకులు ఆయుబ్ ఖాన్, పలువురు ముస్లిం నాయకులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని మండలంలోని ఆలినాకిపాలెంలో నిర్వహించారు. విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లను పమిడిముక్కల మండల కోఆప్షన్ సభ్యులు దియానత్‌ఆలీ అందజేశారు. కూచిపట్ల కిరణ్ ఎన్నారై ఆధ్వర్యంలో వారి తండ్రి కూచిపట్ల వెంకటేశ్వరావు జ్ఞాపకార్థం ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో యేసురు మస్తానరావు, కంబపు రాంబాబు, ఎంపిటిసి సజ్జాద్, కమిటీ చైర్మన్ ఉస్మాన్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు హైదర్‌ఆలీ, సిఆర్‌పి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



రౌడీషీటర్ కోపూరి రమేష్ హత్య

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురంలో ఔట్ ఏజెన్సీ, మాలపల్లిలో జరిగిన రౌడీషీటర్ కోపూరి రమేష్ (38) హత్యపై శుక్రవారం భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రమేష్ 2002 సంవత్సరంలో భవానీపురం హెచ్.బీ. కాలనీకి చెందిన పూర్ణిమను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. అనంతరం కొన్ని గొడవల కారణంగా రమేష్‌పైన భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటు నమోదైంది. సుమారు ఆరు నెలల క్రితం రమేష్ తన భార్యతో గొడవపెట్టుకొని తండ్రి దేవదాస్ వద్ద ఉంటున్నాడు. రాత్రిళ్లు ఇంటి వద్ద పడుకుని, పగలు భవానీపురం వెళ్లి వస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ ఉదయం రమేష్ భవానీపురంలోని ఔట్ ఏజెన్సీ, మాలపల్లెలో ఉండే తన ఫ్రెండ్ గుంటూరు ప్రవీణ్ రూమ్‌కి వెళ్తున్నానని చెప్పి వెళ్ళాడు. 8వ తేదీ ఉదయం తండ్రి దేవదాస్‌కు రమేష్ ఫోన్ చేసి తాను ప్రవీణ్, అతని ఫ్రెండ్ చిన్నబాబు, నరేష్, పండు, ప్రసన్న, జంపర్ తదితరులతో భవానీపురంలో రూములో ఉన్నానని, సాయంత్రం ఇంటికి వస్తానని తెలిపాడు. ఇంటికి రాకపోయేసరికి దేవదాస్ 10వ తేదీ భవానీపురంలోని గుంటూరు ప్రవీణ్ ఇంటికి వెళ్లి చూడగా లోపల గదిలో రమేష్ రక్తం మడుగులో పడి చనిపోయి వున్నాడు. శరీరంపై గాయాలు వున్నాయి. అక్కడే వున్న గుంటూరు ప్రవీణ్‌ను రమేష్‌ను ఎందుకు చంపావని దేవదాస్ సమాధానం చెప్పేదేంటి అని అక్కడి నుండి వెళ్లిపోయాడు. దేవదాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంటూరు ప్రవీణ్, అతని స్నేహితులపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

సమాజాన్ని చీల్చుతున్న కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించటానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని పలువురు రచయితలు, కవులు, కళాకారులు పిలుపునిచ్చారు. స్థానిక ఏ.జి. కె స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సాహితీ ప్రవంతి కన్వనర్ ఎల్.సురేంద్ర అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.ప్రభాకర్ సభను ప్రారంభించి మాట్లాడారు. విశ్రాంత ఎ.ఎన్. ఆర్ కళాశాల చరిత్ర విభాగాధిపతి కె.గాంధీ బాబు, అభ్యుదయ కవి జి.మాల్యాద్రి, విశ్రాంత తెలుగు పండితుడు వి. రాఘవచారి, పల్లెబాట వర్కింగ్ ఎడిటర్ డి.ఆర్.బి.ప్రసాద్, సాహితీ ప్రవంతి కో కన్వీనర్ బి.వి.శ్రీనివాసరావు, రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు ఆర్ వి.ఎల్.నరసింహారావు మాట్లాడారు. సమ సమాజం, వివక్ష లేని సమాజం కోసం కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సాహిత్యాభిమానులు మేడిపల్లి ప్రాన్సిస్, గంట సాధు శుభకర్, పి.శాంతాచారి,జి.నారాయణ, ఐద్వా కార్యదర్శి పి.రజని. సహాయ కార్యదర్శి బి.అరుణ, నాయకులు పి.వీరమ్మ షౌకతున్నీస, లారీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు దుర్గారావు ,గుప్త తదితరులు పాల్గొన్నారు

ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు మండలం ఆకునూరు అంబేద్కర్ నగర్‌లో డయేరియా భారిన పడిన వారికి మెరుగైన వైద్యసేవలందించాలని టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డయేరియాకు చికిత్స పొంది ఇళ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని గ్రామ సర్పంచ్ గోలి వసంతకుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, కొండా ప్రవీణ్ శుక్రవారం పరామర్శించి ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయేరియా అదుపు చేసేందుకు గ్రామ పంచాయతీ పరంగా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఆహార అలవాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. వాంతులు, విరేచనాలు అవుతుంటే అశ్రద్ధ చేయకుండా గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరానికి వచ్చి చికిత్స పొందాలని సర్పంచ్ సూచించారు. నాయకులు ఈడే అంజిబాబు, తాతబ్బాయి తదితరులు డయేరియా బాధుతలను పరామర్శించిన వారిలో ఉన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక మండలం గుల్లలమోద గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు చేకూరిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గుల్లలమోద సచివాలయం పరిధిలో 672 గహాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కుప్పకూలిన రామాలయం శ్లాబ్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

బందరు మండలం గొరాలదిబ్బ గ్రామంలో సుమారు 70 ఏళ్ల క్రితం నిర్మించిన రామాలయ ఆలయం పై భాగంలో ఉన్న శ్లాబ్ శుక్రవారం కుప్పకూలింది. శ్లాబ్ కూలే సమయంలో ఆలయంలో పికెట్ నిర్వహిస్తున్న బందర్ రూరల్ పోలీసులు. ఒక్కసారిగా పెచ్చులు ఊడి పడుతుండడంతో అప్రమత్తమై ఆలయంలో నుండి బయటకు పరుగులు తీశారు. ఐదు నిమిషాల్లో మొత్తం ఒక్కసారిగా కుప్పకూలింది రూరల్ సీఐ కొండయ్య, రూరల్ ఇన్చార్జి ఎస్ఐ నాగరాజు పరిశీలించారు.

15 నుంచి ఉపాధి గ్రామ సభలు

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలంలోని 27 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ప్రణాళిక, పనులు గుర్తించటానికి గ్రామ సభలు ఈనెల 15 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. 15న పొట్టిపాడు గ్రామ పంచాయతీలో, ఉంగుటూరు, ఎన్.ఎ పేట, ఎలుకపాడు, పెద అవుటపల్లి, పొనుకుమాడు, 16న మానికొండ, ఇందుపల్లి, బొకినాల, వేమండ ,చికినాలలో జరుగుతుందని పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : జోగి

ప్రజాశక్తి-బంటుమిల్లి

రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ ముఖ్యమంత్రి సంతకంతో కూడిన కరపత్రాన్ని లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి జెడ్పీటీసీ మలిసెట్టి వెంకట రమణ, బంటుమిల్లి ఎంపిపి వెలివెల చినబాబు, బంటుమిల్లి ఎంపిడిఓ స్వర్ణ భారతి, బంటుమిల్లి తాసిల్దారు సత్యనారాయణ, ముంజులూరు గ్రామ సర్పంచ్ కూనపురెడ్డి సునీత, మండల కన్వీనర్ రాజాబాబు, సుజ్ఞానం మహేష్ కంచడం ప్రెసిడెంట్ బందారు చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులు అవలంబించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో సాగునీటి కాలువలు డ్రెన్లలో తూడు నివారణ పెద్ద సమస్యగా ఉన్నందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని తూడు తొలగింపునకు ఆధునిక పద్ధతులు అవలంభించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా జలవనరులశాఖ అధికారులకు సూచించారు శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో జలవనరులశాఖ అధికారులతో సమగ్ర సమీక్షా నిర్వహించారు.జిల్లాలో జలవనరులశాఖ సమగ్ర స్వరూపం, కష్ణానది పరీవాహక ప్రాంతం ప్రకాశం బ్యారేజ్ నుండి జిల్లాలో కాలువల నీటి విడుదల, కాలువల నిర్వహణకు, డ్రైనేజిలు వాటి సమగ్ర స్వరూపం, కష్ణా డెల్టా సమగ్ర స్వరూపం జలవనరులశాఖకు సంబంధించి డివిజన్లు సర్కిళ్లు వాటి పరిధి, అధికారులు, సిబ్బంది. సమగ్ర వివరాలతో ఇరిగేషన్ ఎస్.ఇ తిరుమలరావు. ఈ ఈ మరియు జిల్లా ఇన్చార్జి కె. శ్రీనివాసరావు. కలెక్టరుకు ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి కాలువలు వాటి క్రింద ఆయకట్టు, మేజర్, -మైనర్ డ్రెన్లు వాటి పరిధిలో ఆయకట్టు గురించి అడిగి తెలుసుకున్నారు. జలవనరులశాఖ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న పథకాలు వాటి ప్రగతి సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈఈలు కష్ణారావు బాబు, డిఈలు, ఎఈలు పాల్గొన్నారు.

కమ్మ సేవాసమితికి రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ కమ్మవారి సేవా సమితికి రూ.50 వేలు విరాళం అందించారు. కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన కార్తీక వన సమారాధన దెందులూరు నియోజకవర్గం జానంపేట లో నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా పుట్టగుంట ను ఆహ్వానించేందుకు కమ్మవారి సేవాసమితి గౌరవ అధ్యక్షులు వీరమాచినేని ప్రభాకర్, కార్యదర్శి వడ్లపూడి కష్ణమోహన్, ఫైనాన్షియల్ సెక్రెటరీ వేగుంట వెంకట సురేష్ బాబు, చిట్టూరి శ్రీనివాస్, గంటా సత్యనారాయణ శుక్రవారం హనుమాన్ జంక్షన్ లోని పుట్టకుంట కార్యాలయానికి విచ్చేశారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు పుట్టగుంట రూ.50 వేలు వారికి అందజేశారు.

విద్యుత్ విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం డి సౌత్ సెక్షన్ పరిధిలో విజిలెన్స్ ఎస్ఇ ఆల్ఫాన్స్, విజిలెన్స్ ఇ.ఇ వెంకటేశ్వరావు, మచిలీపట్నం ఇ.ఇ ఎం.భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో 30 బ్యాచ్లుగా విడిపోయి 1696 సర్వీసులు తనిఖీ చేశారు. అదనంగా లోడ్ వాడుతున్న 39 సర్వీసులకు గాను రూ.1.22 లక్షలు,విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇద్దరు వినియోగదారులకు రూ.50 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా నగరంలోని హెచ్.టి సర్వీసులను విజిలెన్స్ యస్.ఇ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మచిలీపట్నం డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులు గడువు తేదీలోపు సకాలంలో బిల్లులు చెల్లించి పెనాల్టీ నుంచి మినహాయింపు పొందాలని సూచించారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వన్‌టౌన్ సిఐగా సురేష్‌రెడ్డి

ప్రజాశక్తి-వన్‌టౌన్: వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సిఐగా సురేష్ రెడ్డి శుక్రవారం భాద్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సిఐగా పనిచేసిన పోలాకి వెంకటేశ్వర్లు ఎస్‌బి సిఐగా బదిలీ అయ్యారు. 2011లో సురేష్ రెడ్డి వన్‌టౌన్ పోలీసు స్టేషనులో ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. నేడు అదే స్టేషన్‌కు సిఐ హోదాలో సురేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. దుర్గమ్మ చెంత సేవ చేసుకునే అదష్టం కల్పించిన పోలీస్ ఉన్నతాధికారులకు రుణపడి ఉంటానని ,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో తన విధులు నిర్వహిస్తానని సిఐ సురేష్ రెడ్డి తెలిపారు.



యువజనోత్సవాల్లో 'సిద్ధార్థ' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో నగరంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్న ఎంఇసి విద్యార్థి ఎం.సింధూ రాజేశ్వరి సుకన్య పలు ఈవెంట్లలో ప్రతిభ కనపరచి పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. వయోలిన్‌లో ప్రథమ స్థానం, కర్నాటక్ వోకల్‌లో సెకండ్ ద్వితీయ స్థానం, హిందుస్తానీ వోకల్‌లో మూడో బహుమతి సాధించినట్లు తెలిపారు. తమ కళాశాలలో ఎంఇసి చదువుతున్న కె.శృతి క్లాసికల్‌లో ప్రథమ బహుమతి, ఫోక్ డ్యాన్స్‌లో యాక్షన్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.



విద్యారంగాభివృద్ధికి బాటలు వేసిన బాటసారి

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకల్లో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు అజరామరమని, నేటి తరం ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పింగళి వెంకయ్య సమావేశపు మందిరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహుభాషాకోవిదుడు, గొప్ప రాజకీయవేత్త, విద్యావేత్త స్వాతంత్ర సమరయోధుడు జనాబ్ అబుల్ కలామ్ సమాజాన్ని ప్రభావితం చేసి మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగానికి ఎనలేని కృషి చేశారన్నారు. తొలుత దర్గా ఇ ఇస్లామీ ఉర్దూ పాఠశాల బిషప్ అజరయ్య పాఠశాలల విద్యార్థులు అందించిన సందేశాలు, అలపించిన గేయాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ శివరామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ, ముస్లిమ్ మతపెద్దలు ముక్తి హబీబ్ మహమ్మద్ మౌలానా అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర



అధికారులు అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, ఇన్‌చార్జి జోనల్ కమిషనర్ డా. ఏ.రవిచంద్, మేనేజర్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రభుత్వం వెంటనే బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య జి.కొండూరు మండల కార్యవర్గ సమావేశంలో డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన జగన్ నేటికీ అమలు చేయలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీ. కొండూరు మండలం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఏ.భరత్, ఎం.లలితశ్రీ, కోశాధికారి వి.రాంబాబు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వై.వి.కృష్ణారావు, బి.సుశీల, శేఖర్, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కానూరులోని కెసిపి సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విపిఎస్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య మాట్లాడుతూ విద్యార్థులు అపజయాలు ఎదురైనా నిరుత్సాహం చెందకుండా విజయం సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, దానికి అనుగుణంగా విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రను తెలుసుకోవడం ద్వారా ప్రేరణ పొంది జీవితంలో లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళ మాట్లాడుతూ విద్యార్థులు తగిన విధంగా నైపుణ్యాన్ని, సానుకూల



దకృథాన్ని అలవర్చుకోవాలని ఉద్బోధించారు. పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కర్మాకర్ మాట్లాడుతూ సాహిత్య ఉత్సవ్ పేరుతో విజయవాడలోని వివిధ సీబీఎస్ఈ పాఠశాలలను ఆహ్వానించి వక్తృత్వ, వాద, వివాద, సజనాత్మక రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రకటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిపి సిద్ధార్థ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సాయికృష్ణ పాల్గొన్నారు.

ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్

రాష్ట్ర మహాసభ విజయవంతం

రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి 206 ప్రతినిధులు హాజరు



సభలో మాట్లాడుతున్న రమణరావు, ఇన్‌సెట్‌లో నరసింహారావు



తీర్మానాలను ప్రవేశపెడుతున్న ఉమామహేశ్వరరావు



తీర్మానాలకు ఆమోదం తెలుపుతున్న ప్రతినిధులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గుడివాడలోని జివిఆర్ కళ్యాణ మండపం (దామరపు సుబ్బన్న నగర్)లో రెండు రోజులుగా జరుగుతున్న ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఏడో మహాసభలు విజయవంతంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహపూరిత వాతావరణంలో మహాసభ జరిగింది. వి.ఉమామహేశ్వరరావు, అనసూయ, ఎన్.రమణరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. రెండో రోజు సభలో కార్యదర్శి నివేదికపై ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి 206 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. ఆయా జిల్లాలకు చెందిన 31 మంది ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్యకలాపాలను తిరిగి పునరుద్ధరించాలనీ, చట్ట వ్యతిరేకంగా బోర్డు నుండి ప్రభుత్వాలు తీసుకున్న నిధులను తక్షణమే బోర్డుకు తిరిగి చెల్లించాలనీ, కార్మికుల కుటుంబాలకు సంబంధించిన మెటర్నిటీ బెనిఫిట్, మ్యారేజ్ బెనిఫిట్లను అమలు చేయాలనీ, సహజ, ప్రమాద మరణాలు భారిన పడిన కార్మికుల కుటుంబాలకు బోర్డు నుంచి నిలిపివేసిన క్లయిమ్‌లను వెంటనే చెల్లించాలని కోరారు. పై డిమాండ్ల సాధనకు పెద్ద ఎత్తున ఉద్యమించాలని మహాసభలో ప్రతినిధులు పేర్కొన్నారు.

మోడీ పర్యటనపై గుడివాడలో నిరసన

కృష్ణాప్రతినిధి : గుడివాడ జివిఆర్ కళ్యాణ మండపం సెంటర్‌లో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖలో మోడీ పర్యటనకు శుక్రవారం నిరసన తెలిపారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీ గోబ్యాక్, విశాఖ ఉక్కును ప్రయివేటీకరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ గోబ్యాక్ అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు టి.లక్ష్మణరావు, కొండ, సిహెచ్ శివ, ఆర్.సిపి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. రాజేష్, నాయకులు పి ప్రభుదాస్ ఐద్వా నాయకులు అరుణ, రజనీ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

